W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-1-2026



06

## కంది విశ్వని చూస్తుంటే మహార్షి సినిమా గుర్తుకు వస్తుంది

ఎన్నారై కంది విశ్వను తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి మల్లిపెద్ది పొగడ్తలతో ముంచెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుల బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో రెండవ రోజు గురువారం జరుగుతున్న 69వ ఎస్‌జిఎఫ్ అండర్ 17 జాతీయ కబడ్డీ బాలుర పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



05

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం

చర్ల రైతు వేదికలో గురువారం ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మ మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మ మరియు షాదీ ముబారక్ 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.



07

## ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా

ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా అని ఎవరు ఎన్ని జిమ్ముక్కులు చేసినా ఎత్తు గడలు వేసినా నోర్లు పారేసుకున్నా ఎర్రజెండా రెపరెపలను నిలువరించడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.




07

# కొత్తగూడెం కార్పోరేషన్‌కు బిగ్ షాక్

- కార్పోరేషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్లు
- ఎన్నికలు జరుగుతాయా జరగవా అంటూ జిల్లా కేంద్రంలో చర్చ

కొత్తగూడెం కార్పోరేషన్‌కు ఎన్నికలు జరుగుతాయన్న ఆనందం ఆవిరవుతుందేమోనన్న ఆందోళన నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరగబోతున్నాయని ఒక వైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నప్పటికీ మరో వైపు ఎన్నికలు జరిగే పరిస్థితి ఇక్కడ లేదని ప్రచారం జరగడం పట్ల అయోమయ పరిస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీలను సుజాతనగర్ మండలంలోని 7 గ్రామ పంచాయితీలను కలిపి కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయటాన్ని దీనిని కొందరు వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసినట్లుగా ప్రచారం ఉంది. భద్రాద్రి బ్యూరో, మహా

ఒక ప్రముఖ న్యాయవాది సైతం చాలెంజ్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేసినట్లుగా చర్చ జరుగుతుంది. పిటిషన్లపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం ఉందని కొందరు సీనియర్ రాజకీయ నాయకులు మాట్లాడు కుంటున్నారు. ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసినట్లయితే దానిపై ఈనెల 27వ తేదీన వాదనలు జరిగే అవకాశముందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు చర్చించుకోవడం గమనార్హం.





## పలు కుటుంబాలను పరామర్శించిన కాపా సుధాకర్

**తల్లాడ, మహా న్యూస్:** తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన శీలం చిన్న రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల కాపా సుధాకర్. అదేవిధంగా గ్రామంలో పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను, లక్ష్మీపురం గ్రామ ఉప సర్పంచ్ బండి బాలశౌరి, శీలం మల్లారెడ్డి, షేక్ మీర్జా, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు రగ్గులు పంపిణీ



**తల్లాడ, మహా:** తల్లాడ మండలం మిట్టపల్లి అంబేద్కర్ నగర్ కాలనీలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు, అంబటిపూడి శ్రీను (ఉప సర్పంచ్) ఆధ్వర్యంలో 75 రగ్గులులి పంపిణీ చేయడం జరిగింది. ఫౌండేషన్ వారు వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నందుకు ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి, ధాతలకు,వరకా రామారావుకి గ్రామ ప్రజల ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు రామారావుని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండా దర్గయ్య, బూరుగు చార్లెస్, అంబటిపుడి కిషోర్, కొండా గోపినాథ్, అభిరామ్ మరియు ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ వేము దినకర్, మర్రెల వెంకటేశ్వరావు, ముజీమ్ పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

**తల్లాడ, మహా:** తల్లాడ మండల కేశవపురం గ్రామంలో గురువారం ఉదయం 6 గంటల నుండి ఏఈఓల ముందస్తుగా గ్రామంలో యూరియా కూపన్లు రైతులకు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ పరిరక్షణలో ప్రశాంతంగా యూరియా పంపిణీ జరుగుతుంది. కేశపురం గ్రామంలో రైతులకు యూరియా ను గ్రామ సర్పంచ్ వనిగండ్ల మాధవరావు, ఉపసర్పంచ్ సాధం రమేష్ ఏఈఓ హసీనా, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వార్డు సభ్యులు చిన్నంశెట్టి శ్రీకాంత్ రైతులకు యూరియాను అందజేశారు.



# అంగన్‌వాడీ కేంద్రాలు.. భవిష్యత్ తరాలకు పునాదులు





**నేలకొండపల్లి, జనవరి 8 మహా:** నేలకొండపల్లి మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోక రాణి ( రాధాకృష్ణమూర్తి) ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి కలిసి చిన్నారు లకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ...అంగన్వాడీ సెంటర్లో పనిచేసే టీచర్లు తమ వృత్తిపరంగా న్యాయం చేయాలని, అదేవిధంగా సమయపాలన తప్పనిసరిగా పాటించి బాల బాలికలకు, గర్భిణీ స్త్రీలకు అందించే పోషక ఆహారాలు సక్రమంగా అందజేయాలని అశోక రాణి కోరారు. సర్కార్ పాఠశాలతో సమానంగా అంగన్వాడికేంద్రాల చిన్నారులకు ఏకరూప దుస్తులు అమలు చేయడం శుభపరిణామం అన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పోషక ఆహారం అందించాలని ప్రతిరోజూ బాలమృతం ఇవ్వాలని ప్రత్యేక శ్రద్ధతో పిల్లలను చసుకోవాలని సర్పంచ్ అన్నారు. చిన్నపిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్లే తల్లి వంటి వారని పిల్లలను ప్రేమగా చూసు కుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని అంగన్వాడి సెంటర్లో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఇలా దుస్తులు అందిం చటం వలన పిల్లల్లో సమానత్వం, ఆత్మ విశ్వాసం పెంచడంతో పాటు హాజరు శాతం మెరుగుపరుతుందన్నారు. కాబట్టి పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడ వడిక నేర్పించే విషయంలో అంగ న్వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవ హరించాలని సర్పంచ్ సూచించారు. అలాగే హై స్కూల్ ని సందర్శించారు పిల్లలు మధ్యాహ్నం భోజనం పరిశీలించరు వారితో కలియు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధనవత్ నాగరాజు, పంచాయతీ కార్య దర్శి రాధాకృష్ణ భూక్య సీతయ్య నాయక్, దిరావత్ రాధాకృష్ణమూర్తి , భూక్య బాలాజీ, భూక్య గోబ్రియా నాయక్, మాధవరావు, దానయ్య , అంగ న్వాడి సూపర్వైజర్ పార్వతి అంగ న్వాడి టీచర్లు భూక్య పద్మ, తేజావత్తు బుజ్జి , భూక్య అరుణ, సబ్ సెంటర్ రాదా, ఆశా కార్యకర్తలు సుజాత కృష్ణకుమారి విజయ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువ కులు మహిళలు చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.




## నేలకొండపల్లికి చేరిన సీఎం కప్ ర్యాలీ

**నేలకొండపల్లి, మహా:** ఎర్రుపాలెం లో ప్రారంభమైన సీఎం కప్ ర్యాలీ గురువారం నేలకొండపల్లి మండలం కు చేరుకుంది. మండల కేంద్రంలో గ్రామ శివారు నుంచి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... యువత లో క్రీడా నైపుణ్యం ను వెలికితీసేందుకు పోటీలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తుతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మ, ఉప సర్పంచ్ మహేశ్వరరావు. కొడిరెక్క వినోద్, సామాల కోటేశ్వరరావు, సోడేపొంగు ప్రశాంత్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ తహాశీల్దార్, ఎంపీడీవోలను సన్మానించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మరెడ్డి

**తల్లాడ, జనవరి, 8 (మహా ):** తల్లాడ నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి), ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మరెడ్డి తల్లాడ అధికారులను సన్మానించారు. గురువారం తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబులను కలిసి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎండి బాబు, అయ్యప్ప ఉన్నారు.



# నామా నోరు అదుపులో పెట్టుకో

## వాలి మంత్రులను విమర్శిస్తే సహించేది లేదు... జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు

**నేలకొండపల్లి, మహా:** మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు నోరు అదుపులో పెట్టుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు సూచించారు. మండలం లోని కోనాయిగూడెం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... జిల్లాలో అభివృద్ధి ని మంత్రులు పరుగులు పెట్టిస్తుంటే కళ్లుండి చూడలేని వాడిగా నాగేశ్వరరావు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంత్రులను అసభ్య పదజాలంతో దూషించటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థాయి ని మించి మాట్లాడటం మానుకోవాలని అన్నారు. ఎంపీగా ఉండి. నియోజకవర్గంలో ఏం చేశావో ప్రజలకు తెలుసునని అన్నారు. పదేళ్లలో ఇళ్లు నిర్మించలేని చేతకాని ప్రభుత్వం కేసీఆర్ పాలన సాగిందని అన్నారు.నిరుపేదలకు లక్షలు ఇళ్ల ను నిర్మించిన ఘనత మంత్రి శ్రీనివాసరెడ్డి ది అన్నారు. అధికారం కోల్పోయిన తరువాత ఏం చేయాలో అర్ధం కాక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. మంత్రుల పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గుణపాఠం చెప్పిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారటం లేదని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు పాకనాటి కన్నారెడ్డి, తిగుళ్ల భవాని, చెరుకుపల్లి రాజేష్, కొత్తపల్లి ఆనందావు, చెరుకుపల్లి ఉపేందర్, మేకల ఆర్జున్, వుల్లోజిప్రభుదాసు, మందడి నాగశ్రీను, పాకనాటి సంగీత తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, మహా:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురతండా కు చెందిన గుగులోత్ రామారావు (47) అనే వ్యక్తి గురువారం బైక్ పై ఖమ్మం వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్దకు రాగానే ఆటో ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి... ప్రధమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం తరలించారు.

## నాణ్యమైన విద్య, భోజనంలో రాజీ పడొద్దు

**నేలకొండపల్లి, జనవరి 8 మహా:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య. భోజనం అందించటం లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి సూచించారు. మండలం లోని మంగాపురతండా స్థానిక ప్రభుత్వ పాఠశాల లను గురువారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నూరు శాతం హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్ధులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్ధులను స్వయంగా నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన ఎలా ఉందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... విద్య. భోజనం లో ఎలాంటి నిర్లక్ష్యం . చేయవద్దని సూచించారు. విద్య బోధన విద్యార్ధులకు అర్ధమయ్యే రీతిలో బోధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్ధులు ఇంటి వద్ద తిన్నంతా మాదిరిగానే వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాజారాంపేట సోసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ,'గోబ్రియా నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగదారులకు సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం

**సత్తుపల్లి, మహా:** విద్యుత్ వినియోగ దారులకు సమస్యలు లేకుండా సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యమని సి.జి.ఆర్.ఎఫ్ఉ1 చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో 11/33 కె.వి సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో డి.ఈ.ఈ రాములు పర్యవేక్షణలో సబ్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు లో సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి,వేంసూరు మండలాల పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు దృష్టికి పలు సమస్యలు వచ్చాయన్నారు. పాడైపోయిన కరెంట్ తీగలు, కరెంటు స్తంభాల నుంచి గృహ సముదాయాలకు విద్యుత్ సరఫరా, విద్యుత్ సరఫరా తీగల మార్పులు, కరెంటు స్తంభాల నుంచి ఇంటి విద్యుత్ కనెక్షన్ మధ్య దూరం ఉండటం వలన వేలాడుతున్న కరెంట్ తీగలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు తదితర సమస్యలపై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, సేకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామన్నారు. పొడవైన వైర్ల సంరక్షణకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాలని తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ అంశంపై వినియోగదారుల నుండి 20 ఫిర్యాదులు వచ్చాయని, డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తామని వినియోగదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఈ లు శరత్, హనుమంతరావు, అనిల్ ,అంకారావు, అధిక సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.



## మౌంట్ ఫోర్ట్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**ఖమ్మం,మహా :** స్థానిక గుట్టల బజార్ ఏరియా లోని మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల పేరెంట్స్ , విద్యార్థునులు సంప్రదాయ వస్త్రాలు ధరించి పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు . పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీ నిర్వహించడం , భోగి మంటలు , హరిదాసు వేషధారణ , సంప్రదాయ నృత్యాలు వంటి కార్యక్రమలు నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెరిగిందని , విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బ్రదర్ జోష్ , ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ కార్యకర్తకు రూ.3 వేలు ఆర్థిక సహాయం



**పినపాక ,మహా:** మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం గ్రామంలో ఎస్సి కాలనీకి చెందిన కొంబత్తిని నర్సింహారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బూర రమేష్‌లు నర్సింహారావు స్వగృహంకి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్దితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అతనికి రూ.3 వేలు ఆర్దికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మేడిపల్లి వీర్రాజు, బోడ నరేష్, మేడిపల్లి శివ, దాసరి రాము, వాసు, క్రాంతి, శశి తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్

## ఇద్దరు స్నేహితుల ఆత్మీయ కలయిక



**పినపాక, మహా:** విద్యార్థి దశలో ఉస్మానియా యూనివర్సిటీలో మొదలైన స్నేహరౌ కాలంతో పాటు వృత్తులు మారినా, బాధ్యతలు పెరిగినా, ఆ అనుబంధానికి మాత్రం ఎలాంటి దూరం పడలేదు. ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఇద్దరు స్నేహితులు సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ క్షణాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిరునవ్వుతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ, పాత జ్ఞాపకాలను తలు చుకున్నారు. “కాలం మారినా మన స్నేహం మారలేదు” అని ఒకరు భావోద్వేగంగా అన్నారు. మరో స్నేహితుడు స్పందిస్తూ, “మన ప్రయాణాలు వేర్వేరు అయినా గమ్యం మాత్రం స్నేహమే” అని చెప్పారు. ఉద్యోగ బాధ్యతల మధ్యనైనా స్నేహానికి సమయం కేటాయించాలన్న సందేశాన్ని ఈ కలయిక ఇచ్చింది. “విజయం మనను పెద్దవాళ్లను చేసింది కానీ, స్నేహమే మనను మనుషుల్ని చేసింది” అంటూ వారు నవ్వుతూ పేర్కొన్నారు. ఈ ఆత్మీయ భేటీ చూసిన వారు, “ఇలాంటి స్నేహాలు అరుదౌ ఇవే జీవితానికి నిజమైన సంపద” అంటూ అభినందించారు. నిజమైన స్నేహం పదవులు, హొదాలకు అతీతమని మరోసారి నిరూపించిన ఈ కలయిక, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. వారు ఒకరు మణుగూరు డి.ఎస్.పి వంగా రవీందర్ రెడ్డి కాగా మరొకరు పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు

## నేడు సర్పంచ్ ,ఉప సర్పంచ్‌లకు మంత్రి పొంగులేటిచే సన్మాన కార్యక్రమం





**పినపాక, మహా:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఉపసర్పంచులను, పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థుల కుటుంబాలను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం నిర్వహించనున్న సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పినపాక కరకగూడెం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ లు గురువారం వేరువేరు ప్రకటనలో కోరారు. శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి మధ్యాహ్నం 3 గంటలకు పినపాక మండలం ఎ రోడ్ బయ్యారంలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ నందు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉఉపసర్పంచ్ లను ఘనంగా సన్మానించనున్నారని తెలిపారు. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు కుటుంబ సమేతంగా, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు అభిమానులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు



**ఖమ్మం,మహా:** జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షమ కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందని అన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి పరామర్శ ఆర్థిక సహాయం



**మహా,దుమ్ముగూడెం:** ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై మృతి చెందిన సీతానగరం గ్రామానికి చెందిన గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పూనెం. శ్రీనివాసరావు మృతదేహానికి భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్, ఏపీవో సుకన్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో శ్రీనివాసరావు మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటని బాధాకరమని అన్నారు. ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీనివాసరావు కుటుంబానికి ఆర్థిక సహాయం**

అగ్ని ప్రమాదంలో మరణించిన గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం అందించారు. గ్రామీణ ఉపాధి పథకం శాఖ నుండి దహన సంస్కరణ ఖర్చుల కింద 20వేల రూపాయలను ఎంపీడీవో వివేక్ రామ్ చేతుల మీదుగా శ్రీనివాసరావు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసరావు కుటుంబానికి శాఖా పరంగా 2 లక్షల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు, కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించగా గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది 15వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి వారి కుటుంబానికి బాసటగా నిలిచారు.

# యువత భగత్‌సింగ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

## గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత బంగారు భవిష్యత్తు నిర్మాణం చేసుకోవాలి





**పినపాక,మహా:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలు, త్యాగాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలోని క్రికెట్ మైదానంలో గంగిరెడ్డి పెద్ద రంగారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదగాలన్నారు. భగత్ సింగ్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు నేటి యువతకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో పౌరులు భాధ్యతగా ఉండాలని, గ్రామాలలో ఏవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామలలోని యువత పోలీసులతో కలిసి పనిచేస్తే అద్భుతమైన సమాజాన్ని నిర్మించవచ్చు అని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తతంగా ఉండాలని తెలిపారు. అనుమానిత వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్ లకు ఫోన్ కాల్ లకు స్పందించవద్దని తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. సైబర్ నేరాలు అడ్వాన్స్ దశలోకి చేరాయని ఇప్పుడు తెలిసిన స్నేహితులు, బంధువుల పేరుతో ఫోన్ చేసి ఆపదలో ఉన్నాము అని డబ్బులు అడుగుతున్నారని అలాంటి ఫోన్ వస్తే వారితో మాట్లాడిన తర్వాత నిజమని తెలిస్తేనే స్పందించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను ఆయన అభినందిస్తూ, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించి యువకులతో కలిసి క్రికెట్ ఆడి క్రీడాకారులతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ, ఎంపిడిఓ సంకీర్త్, సిఐ వెంకటేశ్వరరావు, ఎంపివో వెంకటేశ్వర రావు, స్థానిక సర్పంచ్ కొర్సా విజయలక్ష్మి, క్రికెట్ నిర్వాహకులు గంగిరెడ్డి సతీష్ రెడ్డి, గంగిరెడ్డి సంతోష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**మహా,దుమ్ముగూడెం:** మండల పరిధిలోని ఎంపీపీఎస్ పెద్దపాడు,కోన బోయినగుంపు, ములకపాడు, చిన్న నల్లబల్లి,సిఎస్ఐ తూరుబాక పాఠశాలలకు దాతలు వితరణగా అందించిన నాలుగు కంప్యూటర్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈవో నాగలక్ష్మి చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. భద్రాచలంలోని ఎం ఆర్ సి లో గురువారం జరిగిన ఒ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ పెద్దపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్ల మోహన్ కుమార్ తన మిత్రులు సహకారంతో లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్లను లాప్టాప్ ను అందించారు. ఈ సందర్భంగా డిఇఓ నాగలక్ష్మి మాట్లాడుతూ... ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలనే సంకల్పంతో ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ అతని స్నేహితులు అందించిన ఈ సహకారం మరువలేనిదని వారి బాటలో మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి మారుమూల ఏజెన్సీల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలకు కావాల్సినటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఈఓ రమాదేవి,దుమ్ముగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరి, భద్రాచలం రాజా శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం

**చర్ల,మహా:** చర్ల రైతు వేదిక లో గురువారం ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మరియు కళ్యాణ లక్ష్మి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టంగా తీసుకున్నదని ప్రతి నిరుపేదకు ఈ పథకాలు అందే విధంగా చేస్తుందని చెప్పారు. సర్పంచ్ సామ్రాజ్యం, తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో లావణ్య, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, కాపుల నాగరాజు,లంక రాజు బ్రహ్మానంద రెడ్డి గుండెపుడి భాస్కర్ రావు , ముమ్మినేని అరవింద్ ,బండి వేణు , సతీష్ ,చీమకుర్తి భద్రం , వల్లి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






## తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం,మహా:** తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సర్వసభ సమావేశం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్. నాగుల్ మీరా ఆధ్వర్యం లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించడం జరిగింది. అనంతరం కమిటీలను నియమిం చారు. ఇట్టి కమిటీ ని ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ గుంటు పల్లి శ్రీనివాస్ , ట్రెసాజిల్లా అధ్యక్షులు తుంబురు సునీల్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు , టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జయపాల్ , ట్రేసా రాష్ట్ర కోశాధికారి బొగ్గవరపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ...

# నెరవేరిన రైతుల ఏళ్ల నాటి కల

**బోనకల్ ,మహా:** బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి 8 కోట్ల రూపాయలతో ఆళ్లపాడు టు రావినూతల బీటి రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ రోడ్డు వలన ఆళ్ళపాడు, రావినూతల రోడ్డు సుగమం కానుంది. ఎన్నో ఏళ్ల రైతుల ఆకాంక్ష నెరవేరబోతోంది. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,రావినూతల సర్పంచ్ భద్రు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ శ్రీను, ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు మండల కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు తోటకూర వెంకటేశ్వరరావు మలాది లింగయ్య పారా శ్రీనివాసరావు మరీదు వెంకటరావు, రావినూతల 11 వార్డు సభ్యులు వై. హేమూన్, నాయకులు రూప్లా నాయక్,ఆవునూరి సత్యనారాయణ, శ్రీ పాటి నాగరాజు , ఇండ్ల నాని, ఆళ్ళపాడు రావినూతల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.





# పొంగులేటి ఇంట ఆత్మీయ మాధురియం!

## స్వరాజ్యమ్మ... శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం!

**ఖమ్మం,మహా:** అధికార హోదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు ఆయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు.

### అమ్మ... అత్తమ్మల పర్యవేక్షణలో.. ఆప్యాయత వడ్డన

ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ... అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో... పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి... మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం.



### ఘుమఘుమలాడే పసందైన రుచులు

ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు.... ఫ్లవర్ బాదుషాలు... మిక్చర్... నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. "మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే" అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం.

### ఏడాది పొడవునా పంచే అనురాగం

పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ పచ్చడి... ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా... తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.





కంది విశ్వని చూస్తుంటే

# మహర్షి సినిమా గుర్తుకు వస్తుంది

## హెలికాప్టర్ రప్పించాలి అంటే అది విశ్వతోనే సాధ్యమైంది

గెలుపొందిన తెలంగాణ జట్టుకు అభినందనలు

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి



**పినపాక, మహా:** ఎన్నారై కంది విశ్వను తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి మల్లిపెద్ది పొగడ్తలతో ముంచెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుల బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో రెండవ రోజు గురువారం జరుగుతున్న 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 జాతీయ కబడ్డీ బాలుర పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుమూల ఏజెన్సీ గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ ఈవెంట్ నిర్వహించడం చాలా గర్వకారణం అని, ఈ ఈవెంట్ కు ఆర్థిక ప్రోత్సాహం అందించిన ఎన్ఆర్ఐ కంది విశ్వ ను ఎంత పొగిడిన తక్కువే అన్నారు. మహర్షి సినిమా లో సీనుం వలే కంది విశ్వ మారుమూల గ్రామానికి హెలికాప్టర్ ను మంత్రిని సైతం ఆహ్వానించడం ఎంతో గర్వనీయమన్నారు. అనంతరం ఆయన తమిళనాడు జట్టుపై విజయం సాధించిన తెలంగాణ కబడ్డీ జట్టును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తెలంగాణ టీం తో స్టెప్స్ వేశారు ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా గడిపారు.నవీన్ రెడ్డి మల్లిపెద్ది తో పాటు ఎన్నారై కంది విశ్వ కూడా డాన్స్ స్టెప్పులు వేస్తూ తెలంగాణ టీమును ఉత్సాహపరిచారు.



# ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా

- పాతికెళ్ల నిరీక్షణ పాల్వంచకు ఎన్నికల నిర్వహణకు చేసిన కృషి ఫలించింది
- రాజకీయ ఓనమాలు తెలియని వ్యక్తుల విమర్శలు హాస్యాస్పదం
- పొత్తులకు ముందుకొస్తే స్వాగతిస్తాం
- కార్పొరేషన్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం
- సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎశీఎల్ఏ కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా అని ఎవరు ఎన్ని జిమ్ముక్కులు చేసినా ఎత్తుగడలు వేసినా నోర్లు పారేసుకున్నా ఎర్రజెండా రెపరెపలను నిలువరించడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో గురువారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమర భేరి సభ సిపిఐ కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని మాట్లాడారు త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయని నోటిఫికేషన్ విడుదల కానుందని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని చెప్పారు. 60 డివిజన్లలో పోటీ చేసేందుకు సిపిఐ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని పొత్తులతో కలిసి వచ్చే వారిని స్వాగతిస్తామని లేదంటే పంచాయితీ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటరి పోరుకైనా సిద్దమే అని చెప్పారు. సిపిఐది ఏముంది అంటూ కొందరు విమర్శలకు దిగుతున్నారని ఇలాంటి విమర్శలు మానుకోవాలని చెప్పారు. ఎవరి సత్తా వారికి ఉంటుందని మా సత్తా ఎంటో పంచాయితీ ఎన్నికల్లో చూపించామని చెప్పుకొచ్చారు. గడిచిన స్థానిక ఎన్నికల్లో మేజర్ గ్రామ పంచాయితీలను సిపిఐ కైవసం చేసుకుందని అవాకులు చెవాకులు పేలే వారికి ఇది గుణపాఠం కాదా అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వాన్ని ఒప్పించామని, ఆ నాటి నుండి నేటి వరకు కోట్లాది రూపాయ నిధుల తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడుతన్నామని అన్నారు. గత 20 సంవత్సరాలుగా మున్సిపల్ ఎన్నికలు జరగకుండా కొందరు రాజకీయ నాయకులు అడ్డుకున్నారని వారి స్వలాభం కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని అభివృద్ధిని అడ్డుకున్నారని మండిపడ్డారు. కుప్పిగంతులు ఎంతో కాలం సాగవని అన్ని రోజులూ ఒకేలా ఉండావని గుర్తు చేశారు. ప్రజా సంక్షమానికి తొలినాళ్ల నుండి సిపిఐ కట్టుబడి ఉందని ప్రజా సమస్యల పరిష్కారానికి పదవులున్నా లేకున్నా కృషి చేశామని ఇప్పుడు ఎంఎల్ఏగా నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అరాచక పాలన సాగిన రోజుల నుండి ప్రజలకు విముక్తి కలిగిందని ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నారని ధౌర్జన్యాలు, దోపిడీలు, కబ్జాలు లేని జనరంజక పాలన ప్రస్తుతం ఇక్కడ సాగుతోందని చెప్పారు. ప్రశాంతతకు మారుపేరుగా మారిన ఈ ప్రాంతంలో గందరగోళం సృష్టించాలని ఎవరి ప్రయత్నించినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఎంతటి వారినైనా ఉపేక్షంచబోమని హెచ్చరించారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేయాలని అత్యధిక స్థానాలన కైవసం చేసుకునేందుకు పాటుపడాలని సూచించారు. ఇందు కోసం ఇప్పటి నుండే ప్రణాళికలు రచించి డివిజన్లలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, పూర్ణచంద్రరావు, సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, రాహుల్, ఫహీం, జిల్లా సమితి సభ్యులు, డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.





# కొత్తగూడెం కార్పోరేషన్‌కు బిగ్ షాక్

**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం కార్పోరేషన్ కు ఎన్నికలు జరుగుతాయన్న ఆనందం ఆవిరవుతుందేమోనన్న ఆందోళన నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరగబోతున్నాయని ఒక వైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నప్పటికీ మరో వైపు ఎన్నికలు జరిగే పరిస్థితి ఇక్కడ లేదని ప్రచారం జరగడం పట్ల అయోమయ పరిస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీలను సుజాతనగర్ మండలంలోని 7 గ్రామ పంచాయితీలను కలిపి కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయటాన్ని దీనిని కొందరు వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసినట్లుగా ప్రచారం ఉంది. అంతేకాకుండా ఒక ప్రముఖ న్యాయవాది సైతం చాలెంజ్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేసినట్లుగా చర్చ జరుగుతుంది. పిటిషన్లపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం ఉందని కొందరు సీనియర్ రాజకీయ నాయకులు మాట్లాడుకుంటున్నారు. ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసినట్లయితే దానిపై ఈనెల 27వ తేదీన వాదనలు జరిగే అవకాశముందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు చర్చించుకోవడం గమనార్హం. గత 25 ఏండ్లుగా పాల్వంచలో మున్సిపల్ ఎన్నికలు జరగలేదు. పాల్వంచ పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని ఎలా ఎన్నికలు నిర్వహిస్తారని కొందరు కోర్టులో కేసులు వేయడంతో అప్పటినుంచి ఇప్పటివరకు ఎన్నికలు జరగలేదు. ఈ సమస్య ఉండగా పాల్వంచ టౌన్ కొత్తగూడెం టౌన్, సుజాతనగర్ లోని ఏడు పంచాయతీలను కలిపి కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తే ఎలా ఎన్నికలు జరుగుతాయని మరికొందరు ప్రశ్నిస్తున్న పరిస్థితి నెలకొంది. పాల్వంచను దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ ఎన్నికలు జరిగే పరిస్థితి కనబడడం లేదని పలువురు బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. ఇదిలా ఉంటే కొందరు మాజీ కౌన్సిలర్లు ఎన్నికలు జరుగుతాయి అంటూ ప్రచారం చేసుకుంటూ రిజర్వేషన్ల ప్రకారం బరిలో దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనాప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్ జరిగిందని ఈ విషయంలో ఎన్నికలకు ముందడుగు పడే వాతావరణం కనిపించడం లేదని ఒకరిద్దరూ సీనియర్ రాజకీయ నాయకులు జిల్లా కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో చర్చించుకోవడం విశేషం.



FOLLOW: @ANNTELUGU
09-01-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## టెట్ పరీక్షలు ప్రశాంతం: కలెక్టర్ జితేష్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** టెట్-2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో సెషన్-కు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్-2కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు పరీక్షా నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ జీవి.కిరణ్ కుమార్ తెలిపారు. సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఈనెల 26వ తేదీన నిర్వహించ తలపెట్టిన 77వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలకు కావాల్సిన ఏర్పాట్ల విషయంపై గురువారం ఆయన సింగరేణి ప్రధాన కార్యాలయంలో కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ సివిల్ ఈ అండ్ఎం ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ మెడికల్ డిపార్ట్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే చేసే కవాతు వందనం మార్చ్ ఫాస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. వేడుకలలో ఉత్తమ ఉద్యోగులు సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేసి గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా సింగరేణి హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవ రావు, వై.వి.ఎల్.వరప్రసాద్, ముకుంద సత్యనారాయణ, డిజిఎం(ఈ అండ్ఎం) ట్రాన్స్పోర్ట్ బి.సీతారాం, డిజిఎం (ఈ అండ్ఎం) ఎం.రాజశేఖర్, డివై.సిఎంఓ కే.నాగరాజు, ఎస్ఈ(సివిల్) రాజేంద్ర ప్రసాద్, డివైపిఎంలు కే.సునీల్ కుమార్, వి.దేవేందర్ రెడ్డి, డివై.ఎఫ్ఎం ఈ.రమేష్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, గౌస్ పాషా, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, ఏఈ(సివిల్) బి.క్రాంతి, జేటిఓ కే.మదన్ గోపాల్, జూనియర్ ఇన్స్ట్రక్టర్ డి.నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, ఇతర పర్సనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు రక్షణకు జెండర్ రిసోర్స్ సెంటర్లు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గృహహింస లింగ వివక్ష లైంగిక వేధింపులు సామాజిక ఆర్థిక సమస్యలకు గురైనప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలియక మౌనంగా భరించే పరిస్థితులను మార్చేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్లు(జి.ఆర్.సి) కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి(డి.ఆర్.డి.ఓ)విద్యాచందన తెలిపారు. జి.ఆర్.సి.ల అమలుపై అవగాహన కల్పించేందుకు గురువారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, ఏపియంలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి దశలో భద్రాచలం, మణుగూరు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు జెండర్ రిసోర్స్ సెంటర్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా మహిళలపై జరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేయడంతో పాటు కుటుంబ వేధింపులు, సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. మహిళా హక్కులు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించడం మానసిక ఒత్తిడికి గురైన బాధితులకు నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. గ్రామ మండల సమాఖ్య సంఘాల్లోని సభ్యులతో సామాజిక కార్యాచరణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ముగ్గురు, మండల స్థాయిలో ఐదుగురు చొప్పున సభ్యులతో ఈ కమిటీలు ఏర్పాటు చేయబడతాయని చెప్పారు. ఈ కమిటీ సభ్యులకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణను సెర్ఫ్ జెండర్ అడ్వైజర్ ట్రైనర్ జమున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డి.పి.ఓ.బి అనూష, జెండర్ ట్రైనర్ జమున, సెర్ఫ్ జెండర్ డి.పి.యం. లింగయ్య గౌడ్, డిస్ట్రిక్ట్ మిషన్ కో-ఆర్డినేటర్ రూప, మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు, ఏపియంలు, డి.ఆర్.డి.ఏ. హెచ్.డి. విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజు కబడ్డీ పోరు

### తమిళనాడు పై గెలిచిన తెలంగాణ జట్టు




**పినపాక, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో రెండవ రోజు గురువారం 69వ ఎస్ జీ ఎఫ్ అండర్ -17 జాతీయ కబడ్డీ పోటీలు జోరుగా సాగుతున్నాయి.తమిళ నాడు జట్టు పై 6 పాయింట్ల తో గెలిచింది. ్రరెండవ రోజు గెలిచిన జట్లు ఇవే... మధ్యప్రదేశ్, పంజాబ్ తలపడగా మధ్యప్రదేశ్10 పాయింట్లు,కేవీఎస్ , విద్యా భారతి తలపడగా..విద్యా భారతి15 పాయింట్లు, ఆంధ్రప్రదేశ్ త్రిపుర తలపడగా ఆంధ్రప్రదేశ్ జట్టు27 పాయింట్లు,అలాగే పుదుచ్చేరి, కర్ణాటక, మహారాష్ట్ర జట్లు విజయం సాధించాయి. ఈ పోటీలలో పాల్గొంటున్న జట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న ఏ పోటీల్లో ఉత్సాహభరిత వాతావరణంలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.





## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా 'నూతన సంవత్సర 2006 'సమాచార హక్కు సంరక్షణ చట్టం -2005' క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య పౌరులకు చట్టం పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల అభిమానం చురగొనాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు సేవాగుణం అలవర్చుకోవాలని అన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం-2005 నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారం అందించేలా అధికారులు బాధ్యత వహించాలని కోరారు. పారదర్శక పాలన కోసం తమ కమిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో బండి రాజ్ గౌడ్, ఎస్.కే. పాష, సమాచార హక్కు సంరక్షణ చట్టం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.